మెట్రో ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మెట్రో ఎండీ ఎన్‌వీఎస్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్,జూన్ 18 : మెట్రో ఉద్యోగాల్లో 30 శాతం స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం మెట్రో ఎండీ ఎన్‌వీఎస్‌రెడ్డిని బేగంపేట మెట్రోభవన్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను వారితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎండీ ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ ఉన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కీసర, జూన్ 18: కీసర మండలం గోధుమకుంట, కరీంగూడలోని ఇంటర్నేషనల్ ఓమౌజయా యూనైటెడ్ యంగ్ స్టార్ అసోసియేషన్, ఓమౌజయా ఏకోపాసన మహాధర్మ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం సంస్థ వ్యవస్థాపకులు ఎస్.పి. మ్యాస్ట్రో ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

ముత్యాలమ్మ గుడికి విరాళం

కీసర,జూన్18: మండల పరిధి చీర్యాల్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ముత్యాలమ్మగుడి నిర్మాణానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ ధర్మేందర్ మంగళవరం రూ.50వేల విరాళాన్ని అందజేశారు.

23 నుంచి అన్నోజిగూడలో బొడ్రాయి వార్షికోత్సవాలు

ఘట్‌కేసర్,జూన్18: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో గ్రామ బొడ్రాయి మూడో వార్షికోత్సవాన్ని ఈనెల 23,24 తేదీల్లో నిర్వహించాలని చైర్మన్ కొండల్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కెఎంరెడ్డి అధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం నిర్ణయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజశేఖర్,సాయిరెడ్డి,గ్రామస్తులు ఉన్నారు.

డబిల్‌పూరల్‌లోని వీరహనుమాన్ ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విచారణకు సహకరించాలని గ్రామస్తులను కోరుతున్న అదనపు డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

సీతారాముల విగ్రహాలు ధ్వంసం

- డబిల్‌పూర్‌లో గ్రామస్తుల నిరసన
- పరిస్థితులను సమీక్షించిన మేడ్చల్ అదనపు డీసీపీ నర్సింహరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి
- గ్రామంలో పోలీసుల భారీ బందోబస్తు

మేడ్చల్ రూరల్, జూన్ 18: శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో వీర హనుమాన్ గుట్టపై చోటు చేసుకుంది. గ్రామ శివారులోని వీర హనుమాన్ గుట్టపై ప్రతి ఏడు శ్రీరామ నవమి రోజున శ్రీ సీతా రాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. ఈ ఏడు కూడా శ్రీరామ నవమి రోజు స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఉపయోగించారు. పొలాల మధ్య ఉన్న ఈ గుట్టపైకి భక్తులు అప్పడప్పుడు వెళుతూ పూజలు నిర్వహిస్తుంటారు. ఇదే క్రమంలో మంగళవారం ఉదయం కొందరు గ్రామస్తులు ఆలయ దర్శనానికి వెళ్లగా ఆలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలు ధ్వంసమై ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామంలోని పెద్దలకు తెలియజేయగా పలువురు ఆలయం వద్దకు వచ్చి చూసి అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మేడ్చల్ సీఐ సత్యనారాయణ, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని విగ్రహాలను పరిశీలించారు. ఇంతలో ఈ విషయం గ్రామంలో దావానంలా వ్యాపించడంతో గ్రామ నాయకులు,

డబిల్‌పూర్ గ్రామ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో ధ్వంసమైన సీతారామ, లక్ష్మణ విగ్రహాలు

ప్రజలు, యువత అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆగ్రహంతో గ్రామ యువకులు నిరసనకు దిగారు. విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలనిడిమాండ్ చేస్తూఆలయం ఎదట నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌వోటీ అడిషనల్ డీసీపీ శోభన్‌బాబు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరకొని పరిస్థితిని పర్యవేక్షించారు.పరిస్థితి విషమించకుండా బెటాలియన్‌ఫోర్స్‌ను రప్పించి గ్రామంలో పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం క్లూస్ టీం, డాగ్‌స్కాడ్‌తో వివరాలను సేకరించారు.

నిందితులను త్వరగా పట్టుకుంటాం:డీసీపీ

విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను త్వరగా పట్టుకుంటామని మేడ్చల్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి తెలిపారు. అంతవరకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఇద్దరు అనుమానితులను గుర్తించచి విచారిస్తున్నామని చెప్పారు. అదే విధంగా నిరసన చేయకుండా శాంతియుతంగా ఉండాలని సీఐ సత్యనారాయణ గ్రామ యువకులకు సూచించారు.పోలీసుల విచారణ కొనసాగుతున్నది.

క్రిస్టియన్ మైనార్టీలకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి, జూన్ 18: క్రిస్టియన్ మైనార్టీలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని పాస్టర్లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దినకరన్, ఆనంద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం..

ఇందిరానగర్ బస్తీలో స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 18: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్, రాజీవ్‌నగర్ బస్తీలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సూచించారు. బస్తీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని, నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కాలనీలు, బస్తీల్లో అధికారులతో సర్వే చేయించి అవసరమైన కాలనీలు, బస్తీల్లో అభివృద్ధిపనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, ఫయాజ్, షరిఫ్, తాజుద్దిన్, ఫరీద్, సురేష్, నర్సింగ్, జమేదార్,రాజేష్, రాము, సురేష్‌రెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి: ఎమ్మెల్యే

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, జూన్ 18: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం 'మనబడి' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యరహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించకుండా విద్యార్థులు, కాలనీల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాపురెడ్డి, నాయకులు మహేశ్‌గౌడ్, జంపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంపై హర్షం

చర్లపల్లి, జూన్ 18: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నిధులు కేటాయించడం సంతోషకరమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. నియోజవర్గ అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.101.52కోట్ల నిధులు మంజూరు కావడంతో మంగళవారం చర్లపల్లి డివిజన్ చక్రీపురం చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్ నుంచి రాంపల్లి చెరువు వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం రూ.37.07కోట్ల నిధులు కేటాయించారని ఆమె తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియను పూర్తి చేసి త్వరగా పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

చక్రీపురం చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సంబంధిత అధికారులను కోరారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో విద్యుత్ అధికారి ఏఈ పృథ్వీ, సిబ్బందితో కార్పొరేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశ్‌నగర్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, పోచయ్యగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రాజుగౌడ్, గోపాల్‌యాదవ్, ముత్యాలు, పుష్పలత, నజీర్, హనుమంత్‌నాయక్, పాండు, భిక్షపతి, శ్రీను, విజయ్, భానుచందర్, బాల్‌నర్సింహ, నర్సిరెడ్డి, గణేశ్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, నవనీత, నీరాజరెడ్డి, సంధ్య, అరుణ, మున్నీ, గిరిజ, వరలక్ష్మి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజుకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి, జూన్ 18: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో డీసీ రాజుకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదలకు ఇప్పటికీ ఉచిత విద్యుత్, రేషన్ కార్డు, పింఛన్లు అందడం లేదని అన్నారు. దరఖాస్తులను మాయంచేసి తప్పించుకుంటున్న ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న పండుగలను పరగణలోకి తీసుకుని రోడ్లకు మరమ్మతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీఎన్ వెంకటేష్, శ్రీనివాస్, ధనరాజ్, లక్ష్మణ్‌గౌడ్, విఠోబా, నవీన్, నాగరాజు, శ్రీకాంత్, రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

పద్మావతి గోదాసమేత ఆలయంలో పూజలు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మల్కాజిగిరి, జూన్ 18: ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు మురళిధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగరావు, స్నేహలత, శ్రీనివాస్‌రావు, శ్రీకర్‌రావు, భూపాల్‌రెడ్డి, కిషన్ రావు, దేవేందర్‌రెడ్డి, కాంతరావు, జోగిరాం అగర్వాల్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

కీసర, జూన్ 18: ఉపాధిహామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ అన్నారు. కీసర మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉపాధి హామీ పథకం కింద 6వ విడత సామాజిక తనిఖీ కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే ఉపాధిహామీ పనులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టే పనుల్లో నాణ్యత పాటించాలని, రికార్డులను సక్రమంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, ఎంపీడీవో గ్యామా, స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఇందిరలక్ష్మీనారాయణ

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

కీసర, జూన్ 18: ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో గ్యామా అన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల పరిధిలోని బడీడు పిల్లలను సరారు బడుల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కీసరలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో గ్యామా సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా కీసర మండల కేంద్రం, తిమ్మాయిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్ కోసం గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభలో సోషల్ ఆడిట్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు.

తిమ్మాయిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గ్యామా

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీవాణి

కాలనీల్లో సమస్యలు తల్లెత్తకుండా చర్యలు తీసుకోవాలి

రామంతాపూర్,జూన్ 18: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టకొని పలు శాఖల అధికారులతో మంగళవారం రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వార్డు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కాలనీల్లో రోడ్లు,తాగునీరు, వర్షపునీరు, డ్రైనేజీ సమస్యలు తల్లెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ హెచ్ ఎండబ్లూఎస్ అధికారులు జీఎం రజనీకాంత్‌రెడ్డి,ఏఈ పల్లె రవీంద్ర, మేనేజర్ కిషన్ ఏఈ శ్వేతశ్రీకు సూచించారు. మ్యాన్‌హోల్స్ లేని చోట కవర్లు వేయాలన్నారు. రోడ్లు తవ్విన చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్‌మహేందర్‌పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

మేడ్చల్ ఎక్సైజ్ పోలీసుల అదుపులో గంజాయి అమ్ముతున్న వ్యక్తులు, పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి,సెల్ ఫోన్లు

శామీర్‌పేట, జూన్ 18: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. మేడ్చల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.నవనీత కథనం ప్రకారం.. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ పరిధిలోని ఒరిస్సాకు చెందిన శంకర్‌భాగ్, సిబాకిలా గంజాయిని విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తుల నుంచి 3.5 కిలోల ఎండు గంజాయి, 2 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా మేడ్చల్ ఇండస్ట్రీయల్, దేవరయాంజాల్, మేడ్చల్‌లోని ఇంజినీరింగ్ కళాశాలల వద్ద అమ్మకాలు సాగిస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తే ఈ నంబర్లు 87265 8740,9182079684,7093755775 కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

ప్రయాణికుల పాలిట శాపంగా మారిన రోడ్డు దుస్థితి

ఈ రోడ్డును బాగు చేయండి సారూ..!

మేడ్చల్, జూన్ 18: మేడ్చల్ నుంచి కిష్టాపూర్ వెళ్లే దారిలో పాడైన రోడ్డును బాగు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. పలు చోట్ల కంకర తేలి లోతైన గుంతలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ ఆర్ వెంచర్ స్వాగత తోరణానికి సమీపంలో ఏర్పడిన గుంత ప్రాణాంతకంగా మారింది. ఈ దారిలో చాలా మంది వినియోగిస్తున్నారు. స్థానికులతో పాటు మేడ్చల్ బస్ డిపో వైపు నుంచి వచ్చే వాహనదారులు శామీర్‌పేట రాజీవ్ రహదారిని చేరుకోవడానికి ఈరోడ్డును వినియోగిస్తున్నారు. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది.

పలు చోట్ల ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ఏండ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతేడాది కేఎల్ఆర్ వెంచర్‌లో నివాసం ఉండే మహి ళ తన కూతురిని ద్విచక్రవాహనంపై తీసుకెళ్తుండగా గుంత వద్ద అదుపుతప్పి, పక్కన ఉన్న నాలా పడిపోయింది. ఈ ఘటన ఆ మహిళలు కాలుకు తీవ్ర గాయమైంది. విరిగిన కాలును బాగు చేయించుకోవడానికి రూ.5 లక్షల వరకు ఖర్చు అయినట్టు స్థానిక కౌన్సిలర్ జంగ హరికృష్ణ యాదవ్ తెలిపారు. పలుమార్లు ఆర్ అండ్‌బీ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా గుంతలను బాగు చేయడం లేదని, వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఐటీఎఫ్ జాతీయ పారా టోర్నీ మంగళవారం ఘనంగా ముగిసింది. బాలికల సబ్‌జూనియర్ అక్వాథ్లాన్ విభాగంలో తెలంగాణకు చెందిన జొహాన్న షిజు రజత పతకంతో మెరిసింది. మిగతా విభాగాల్లో దుర్విశ పవార్, సోరమ్, నెల్షి, తొకోచామ్ గౌతమ్, అథర్వ్ షాజి పాటిల్, స్నేహల్ జోషి, రోషన్ గోండ్ పసిడి పతకాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రయథ్లాన్ అధ్యక్షుడు మదన్‌మోహన్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

–హైదరాబాద్, ఆట ప్రతినిధి

రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలో 'సాయ్' జట్టు విజయం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పుగూడ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలో భారత క్రీడా ప్రాధికార సంస్థ(సాయ్) జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జరిగిన టోర్నీ ఫైనల్లో సాయ్ టీమ్ 41-35 తేడాతో నవశక్తి క్రీడా మండల్‌పై విజయం సాధించింది. విజేత, రన్నరప్ జట్లకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ ట్రోఫీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సతీశ్‌కుమార్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ డిపోలో అమ్మవారికి పూజలు

చర్లపల్లి జూన్ 18: కుషాయిగూడ డిపోలో మంగళవారం జరిగిన అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్‌రెడ్డి హాజరై అమ్మవారికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం.ఎమ్ సురేష్ చౌహాన్, పీఓ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ చంద్రకాంత్, అసిస్టెంట్ మేనేజర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.